ప్రజాశక్తి
ఆదివారం 29 సెప్టెంబర్ 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు





ముగిసిన ఖరీఫ్ సేద్యం

భారీగా తగ్గిన పత్తి, మిర్చి - గుంటూరు జిల్లాలో 15 శాతం, పల్నాడులో 30 శాతం భూములు ఖాళీ!

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఆటుపోట్ల మధ్య ప్రారంభమైన ఖరీఫ్ సేద్యం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ దాదాపుగా ముగిసింది. ఆదిలో వర్షాభావం, ఆ తర్వాత వేడిగాలులు, అధిక వర్షాలు, గతనెల రోజులుగా అతివృష్టితో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో దిగుబడులపై రైతుల్లో కొంత అయోమయం నెలకొంది. ఖరీఫ్‌లో పూర్తిస్థాయి విస్తీర్ణంలో పంటలు వేయలేదు. గుంటూరు జిల్లాలో 85 శాతం, పల్నాడు జిల్లాలో 75 శాతం విస్తీర్ణంలోనే పంటలేశారు.



కంది పైరు

పల్నాడు జిల్లాలో జిల్లాలో మొత్తం 5.60 లక్షల ఎకరాల విస్తీర్ణం ఉండగా ఇప్పటి వరకు 3.92 లక్షల ఎకరాల్లోనే సాగు జరిగింది. వర్షాలు ఆశాజనకంగా ఉండటం, కాల్వలకు పూర్తి స్థాయిలో నీరు వస్తున్నా ఇప్పటికీ ఖరీఫ్ సాగు పూర్తవ్వలేదు. 1.05 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు 80 వేల ఎకరాల్లోనే వరి నాట్లు వేశారు. 50 వేల ఎకరాల్లో కంది సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 63 వేల ఎకరాల్లో వేశారు. ప్రస్తుతం కందిపప్పుకు బాగా డిమాండ్ ఉండటం, మిర్చికి పెట్టుబడి పెరగడం వల్ల కొంత మంది రైతులు ఈఏడాది కంది వైపు మొగ్గుచూపారు. 2.65 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా ఉండగా 1.60 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. దాదాపు లక్ష ఎకరాల్లో పత్తి సాగు తగ్గిందని అధికారులు తెలిపారు. దాదాపు 1.20 లక్షల ఎకరాలలో మిర్చి సాగు చేస్తారని భావిస్తుండగా ఇప్పటి వరకే కేవలం 60 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. ఇతర పంటలు మరో 60 వేల ఎకరాలల్లో సాగు చేశారు. మినుము, పెసర, జ్యూట్, పొగాకు, సోయాబిన్ పంటలను అధికంగా సాగు చేశారు.

ఈ ఏడాది రైతులకు పెట్టుబడి సాయం అందకపోవడం, బ్యాంకుల నుంచి రుణాలు ఇవ్వకపోవడం తదితర కారణాల వల్ల కొంతమేరకు మందగమనం ఉన్నా వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తెచ్చి కూడా సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇటీవల అధిక వర్షాల వల్ల 30 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈ మేరకు అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. కానీ రైతులకు



గుంటూరులో జాషువా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, రామారావు తదితరులు

జాషువా సాహిత్య కళాకేంద్రాన్ని నిర్మించాలి

ఎమ్మెల్సీ కెస్ లక్ష్మణరావు - విశ్వనరుని జయంతి సందర్భంగా పలువురు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

రాజధాని అమరావతి ప్రాంతంలో గుర్రం జాషువా పేరుతో సాహిత్య కళా కేంద్రాన్ని ప్రభుత్వం నిర్మించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. జాషువా 129వ జయంతి సందర్భంగా నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు తదితరులు పూలమాల వేసి నివాళు లర్పించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాషువా జయంతి నిర్వహించగా చిత్రపటానికి కలెక్టర్ పి.అరుణ్‌బాబు పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గుంటూరులో లక్ష్మణరావు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన పల్నాడు జిల్లాకు జాషువా పేరు పెట్టాలని, గుంటూరులో నగరంలో ఉన్న జాషువా సమాధిని స్మృతి వనంగా మార్చాలని కోరారు.



జాషువా చిత్ర పటానికి పూలమాలలేసి నివాళు లర్పిస్తున్న పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

పాశం రామారావు మాట్లాడుతూ జాషువా కుల వివక్ష, అంటరానితనాన్ని ఎదుర్కొన్నాని, జీవితాంతం సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 79 ఏళ్లయిన నేటికీ కులవివక్ష అంటరానితనం, దళితులపై దాడులు, మహిళపై అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ స్థితిలో

2లో

ఉద్యోగుల బదిలీల్లో ఇష్టారాజ్యం

7 వీక్షణం 2లో



డెంగీ బాధిత బాలుణ్ణి పరీక్షిస్తున్న వైద్యులు

ఇద్దరికి డెంగీ - రంగంలోకి వైద్యబృందం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల పరిధిలోని అనంతవరం, వడ్డమాను గ్రామాల్లో డెంగీ జ్వరాల వ్యాప్తిపై వైద్య ఎకడమిక్ బృందం శనివారం పరిశీలన చేపట్టింది. ఇంటింటికీ తిరిగి జ్వరాల సర్వే చేశారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో ఆయాగా పనిచేస్తున్న అనంతవరానికి చెందిన మహిళ, వడ్డమానులో 11 ఏళ్ల బాలుడు డెంగీ బారిన పడడంతో వైద్యులు రంగంలోకి దిగారు. జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్థానికులకు వివరించారు. అనంతరం వెంకటపాలెం లంక వాసుల వద్దకెళ్లి ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జ్వరాల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని దోమతెరలు వాడాలని సూచించారు. నీటిని కాచి చల్లార్చుకొని తాగాలని, ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు పడాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. బృందంలో డాక్టర్ ఎం.రవీంద్ర నాయక్, ఎస్ స్ఫూర్తి, కె.సాయిశ్రీనివాస్, డి సుగుణ, వి.వరప్రసాద్, జిల్లా మలేరియా అధికారి పిబికె సుబ్బరాయన్, పిహెచ్‌సి సిబ్బంది శేషగిరిరావు, కె.నరసింహారావు, హెచ్‌వి నాగమ్మ ఉన్నారు.

డ్రోన్ల వినియోగం పెంచండి

లాం వర్సిటీలో అధికారులతో కేంద్ర మంత్రి చంద్రశేఖర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి చంద్రశేఖర్

గత రెండేళ్లలో రైతులకు ఏం చేశారు? రాబోయే రెండేళ్లలో ఏం చేయబోతున్నారు? అనే అంశాలపై ప్రణాళిక సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సీడింగ్ కౌటింగ్, ఎరువులు, పురుగుమందుల పిచికారి జరగాలని, ప్రతి మండలంలో మూడు డ్రోన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని అధికారులను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. లాంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శనివారం సాయంత్రం శాస్త్రవేత్తలతో ఆయన సమీక్షించారు. చీడపీడలకు, ఏ వాతావరణానికి అయినా తట్టుకునేలా కంది, మిర్చి, పెసర, పత్తి విత్తనాలను రైతులకు అందించాలన్నారు. డ్రోన్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. పరిశోధనలు జరుగుతున్న విధానంపై అడిగి తెలుసుకున్న మంత్రి యాంత్రీకరణపై పరిశోణలు చేయాలని చెప్పారు. హరిత విప్లవం, వ్యవసాయ పరిస్థితులు, పెట్టుబడులు పెరుగుదల వంటి అంశాలపై మంత్రికి అధికారులు వివరించారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న పంటల నష్టపరిహారంపై మంత్రికి వ్యవసాయాధికారులు వివరించారు. మంత్రి మాట్లాడుతూ నష్ట పరిహారం విడుదలకు ఇకెవైసి 92 శాతం పూర్తయిందని, గతంలో హెక్టారు (రెండున్నర ఎకరాలు) రూ.17 వేల పరిహారమిస్తే ఇప్పుడు రూ.25 వేలు ఇస్తున్నామన్నారు. జిల్లాలో 42,846 ఎకరాలు వరదలకు దెబ్బతిన్నాయని, రూ.42.98 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తామని తెలిపారు. సమీక్షలో ఎమ్మెల్యేలు బి.రామాంజనేయులు, టి.శ్రావణ్‌కుమార్, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జెసి భార్గవ్‌తేజ పాల్గొన్నారు.



ఫైన్‌ఆర్ట్స్ విద్యార్థుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫైన్ ఆర్ట్స్ విభాగంలో శనివారం ఉదయం తరగతుల సమయంలో విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. తరగతి గదిలో విద్యార్థులు బాహాబాహీకి దిగారు. ఇద్దరు విద్యార్థులు కలసి సహచర విద్యార్థిపై దాడి చేశారు. విషయాన్ని బాధిత విద్యార్థి డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలికి పోలీసులు, వర్సిటీ అధికారులు చేసుకున్నారు. ఫైన్ ఆర్ట్స్ విభాగం రెండు నెలలుగా వివాదాలకు బిందువుగా మారింది. గతంలో అధ్యాపకులు ఒకరిపై ఒకరు వర్సిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఫైన్ ఆర్ట్స్ విభాగంలో పరీక్షలు షెడ్యూల్ ప్రకారం కాకుండా ముందస్తుగా నిర్వహించారంటూ వర్సిటీ అధికారులకు విద్యార్థులు ఫిర్యాదు చేశారు థియరీ పరీక్షలు పూర్తయినా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించలేదని రెండ్రోజుల క్రితం రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తాజాగా మరో వివాదం తలెత్తింది. అయితే వివాదానికి గల కారణాలు మాత్రం గోప్యంగా ఉంచారు.

ముగిసిన ఖరీఫ్ సేద్యం

(మొదటి పేజీ తరువాయి)

సాయం అందలేదు. వరి, పత్తి, మిర్చి కంటే ఈ ఏడాది ఇతర పంటల వైపు రైతులు దృష్టి సారించారు. పొగాకు, సోయాబిన్, అపరాల సాగు చేయడమే మేలనే భావనలో ఉన్నారు. మిర్చి సాగు వల్ల గతేడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది పొగాకు సాగుకు ఎక్కువ మందిరైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రధానంగా పొగాకు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు గణనీయంగా పెరగడం వల్ల సాగర్ ఆయకట్టు పరిధిలోని ప్రత్తిపాడు, చిలకలూరిపేట, నర్సరావుపేట, తాడికొండ తదితర నియోజకవర్గాల్లోని దాదాపు 30 గ్రామాల రైతులు పొగాకు సాగుకు సన్నద్ధమయ్యారని తెలిసింది. 3 వేల ఎకరాల్లో పొగాకు సాగు జరిగినట్టు చెబుతున్నారు. సాగర్ ఆయకట్టులో వరికి ఈ ఏడాది అనుమతి ఇచ్చినా ఇంకా పూర్తి స్థాయిలో నాట్లు పూర్తి వేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాల్వలకు నీరు వస్తున్నా, వర్షాలు ఆశాజనకంగా ఉన్నా వరి సాగు పూర్తిస్థాయిలో జరగలేదు.

గుంటూరు జిల్లాలో 85 శాతం విస్తీర్ణం సాగైంది. జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 2.55 లక్షల ఎకరాల్లోనే సాగు జరిగింది. సాగు చేసిన పంటల్లో 42 వేల ఎకరాలలో అధిక వర్షాలకు పంటలు దెబ్బతిన్నట్టు తేల్చారు. జిల్లాలో గత నెల 30,31 తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు 83 వేల ఎకరాల్లో పంట నీట మునగ్గా నిబంధనల ప్రకారం 42 వేల ఎకరాల్లోనే పంట నష్టం జరిగిందని నిర్ధారించారు. 33 శాతంకి మించి పంట నష్టం తక్కువగానే జరిగిందని, ఎక్కువ రోజులు నీరు ఉండటం వల్ల పంట మొత్తం నష్టపోయిందని అంచనా వేశామని, కానీ పొలాల్లో నీరు తొలగిన తరువాత స్వల్పజాగ్రత్తలు తీసుకుంటే పంట నిలదొక్కుకుంటుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. ఖరీఫ్‌లో జిల్లాలో 1.64 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు 1.40 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇప్పటి వరకు వరి సాగు చేయని వారు వచ్చే నెలలో రబీ కింద ఇతర పంటలను సాగు చేస్తారని అధికార వర్గాలు తెలిపాయి. పత్తి 66 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు 53 వేల ఎకరాల్లో సాగు చేశారు. 50 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 15 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. ఇంకా ఇతర పంటలు దాదాపు 47 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఖరీఫ్ సీజన్ ముగియడం వల్ల ఇక రబీ పంటలపై రైతులు దృష్టి సారించే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు ఏ పంటా వేయని వారు దాదాపుగా ఒక పంటను కోల్పోయినట్టేనని అధికారులు తెలిపారు. ఇప్పటికే వరి సాగు చేసిన వారు జనవరిలో రబీ పంటలు వేస్తారని, వాణిజ్య పంటలు వేసిన వారు మరో పంటవేసే అవకాశం లేదంటున్నారు.

జాషువా సాహిత్య కళాకేంద్రాన్ని నిర్మించాలి

(మొదటి పేజీ తరువాయి)

జాషువా సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.కృష్ణకాంత్, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, నాయకులు కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు. పల్నాడు కలెక్టరేట్‌లో కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ జాషువా పల్నాడు ప్రాంత వాసి కావడం మనకు గర్వకారణమన్నారు. చైతన్యవంతమైన రచనలు చేశారన్నారు. గబ్బిలం కావ్య ఖండంలో దళితుల సమస్యలను ఏకరవు పెడుతూ గబ్బిలంతో ముచ్చటిస్తూ తాను పడ్డ కష్టాలను గబ్బిలంతో చెప్పుకుంటూ 'నువ్వు అన్ని గుడులు తిరుగుతుంటావు కదా మా సమస్యలను శివుని ముందు ఏకరవు పెట్టి పరిష్కరించాలని' కోరుతూ ఉంటాడని తెలిపారు. సమాజాన్ని చైతన్య పరిచే విధంగా జాషువా కవితలు ఉంటాయని, ఆయన జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు. డిఆర్ఒ కె.వినాయకం మాట్లాడుతూ గుర్రం జాషువా ఔన్నత్యాన్ని విశదీకరించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీ ఓబుల్ నాయుడు మాట్లాడుతూ గుర్రం జాషువా జీవిత వృత్తాంతాన్ని అందరికీ తెలపాల్సిన అవసరం ఉందన్నారు.

ఉద్యోగుల బదిలీల్లో ఇష్టారాజ్యం

7 వీక్షణం

ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జరిగిన ఉద్యోగుల బదిలీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎవరికి తోచిన పద్ధతుల్లో వారు వ్యవహరించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగులలో ఎక్కువ మంది తాము కోరుకున్న స్థానాలకు వెళ్లడం, అదేస్థానంలో కొనసాగడానికి ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకుని వారి సిఫార్సు లేఖలను అందించారు. గతంలో ఉద్యోగ నియామకం కోసం లంచాలిచ్చే వారు. ఇప్పుడు కోరుకున్న ప్రదేశానికి వెళ్లడానికి, తమ స్థానంలో కొనసాగడానికి ప్రజా ప్రతినిధులు, పై అధికారులకు లంచాలిచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వచ్చాయి. ఉద్యోగ సంఘాల్లో పనిచేసే వారికి ఉన్న మినహాయింపులను కూడా కొంత మంది అక్రమంగా వినియోగించుకునేందుకు సంఘం నాయకులు సహకరించారనే విమర్శలు లేకపోలేదు. దాదాపు 35 రోజుల పాటు జరిగిన బదిలీల ప్రక్రియలో ఈసారి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు ఆస్కారం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది.

పంచాయతీ రాజ్‌లో అత్యంత పారదర్శకంగా బదిలీలు జరిగాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించినా ఆ శాఖ పరిధిలో జిల్లా పరిషత్ ఉద్యోగుల బదిలీల్లోనే ఎక్కువగా ఉత్తర-దక్షిణలు పనిచేశాయి. ఏళ్ల తరబడి పనిచేస్తున్న వారు ఇక్కడే కొనసాగారు. టిడిపి ఎమ్మెల్యేల సిఫార్సులను సైతం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా పక్కన పెట్టడంపై పలువురు గుర్రుగా ఉన్నారు. అంతేగాక ఉద్యోగ విరమణకు కనీసం ఏడాది ముందు బదిలీ చేయరాదని, వికలాంగులకు, అనారోగ్యంతో ఉన్న వారికి మినహాయింపు ఇవ్వాలనే నిబంధనలనూ పట్టించుకోకుండా తమను ప్రసన్నం చేసుకోని వారిని అత్యంత దూర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారికి బదిలీ తప్పనిసరని ప్రభుత్వం చెప్పినా వారికిష్టమైన వారిని కొనసాగించి ఇష్టం లేనివారిని దూర ప్రాంతాలకు బదిలీ చేశారు.

ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్ మెంట్, మున్సిపల్ పరిపాలన, గ్రామ, వార్డు సచివాలయాలు, పౌరసరఫరాల శాఖ, మైనింగ్, జియాలజీ, అన్ని ఇంజినీరింగ్ శాఖలు, దేవాదాయ, రవాణ, పరిశ్రమలు, విద్యుత్, స్టాంప్సు, రిజిస్ట్రేషన్, కమర్షియల్ టాక్సు జిఎస్‌టి తదితర శాఖల బదిలీలకు అవకాశం కల్పించగా ఎక్కువ శాఖల్లో శాఖలలో జిల్లా స్థాయి అధికారులు ఉద్యోగులకు ప్రజా ప్రతినిధుల సిఫార్సుల లేఖల ఉన్నా ఎంతోకొంత ముట్టజెప్పనిదే వారు కోరుకున్న ప్రాంతాలకు బదిలీచేయలేదు. గత ప్రభుత్వంలో వైసిపి ప్రభుత్వానికి అంటకాగి టిడిపిని ఇబ్బంది పెట్టిన వారిలో కొంత మంది యథాతథంగా కొనసాగారు. బదిలీపై నిషేధం అమలులోకి వచ్చినా పాత తేదీలతో బదిలీల ఉత్తర్వులు ఇవ్వాలని ఇప్పటికీ జిల్లా పరిషత్‌లో పైరవీలు కొనసాగుతున్నాయి. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ బదిలీల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ప్రణాళిక విభాగంలో కొంత మందిని బదిలీ చేసినా వారు రిలీవ్ కాకుండా గడువు ముగిసినా కొనసాగుతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)



సమ్మెకాలం జీతం చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు : మున్సిపల్ కార్మికుల సమ్మె కాలం జీతం వెంటనే చెల్లించాలని, కార్మికుల ఇతర సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ముత్యాలరావు కోరారు. శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ పి.శ్రీనివాసులుకు వినతిపత్రం అందచేశారు. ముత్యాలరావు మాట్లాడుతూ విజయవాడ వరద నివారణ చర్యల్లో పాల్గొన్న కార్మికులకు రెండు జతల బట్టలు, కుట్టుకూలి ఇవ్వాలని సిడిఎంఎ ఆదేశాలను అమలు చేయాలన్నారు. వెహికల్‌షెడ్ కార్మికులు పనిభారంతో అనారోగ్యం పాలవుతున్నారని, ఇటీవల నలుగురు డ్రైవర్లు మతి చెందారని, డ్రైవర్లు, క్లీనర్లకు చట్ట ప్రకారం 8 గంటల పని దినం అమలు చేయాలని కోరారు. ఇంజినీరింగ్ కార్మికులకు కూడా 15 రోజుల క్యాజువల్ లీవులు, మహిళా కార్మికులకు 15 రోజులతో పాటు అదనంగా ఐదు రోజుల క్యాజువల్ లీవులు అమలు చేయాలన్నారు. హెడ్ వాటర్ వర్క్సులో కార్మికులకు రక్షణ పరికరాలు, పనిముట్లు ఇవ్వాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ సమ్మె కాలం జీతం ఇస్తామని, ఇతర సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశిస్తానని చెప్పారు.

స్వచ్ఛతా హీ సేవలో ఈశ్వర్ ఇంజినీరింగ్ విద్యార్థులు



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పరిసరాల శుభ్రత ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉంటామని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ అన్నారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై గ్రామ ప్రజలకు విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు అవగాహన కల్పించారు. కేసానుపల్లి గ్రామ చుట్టు పక్కలున్న వ్యర్థాలను తొలగించారు. కళాశాల డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతిఒక్కరి జీవితంలో ముఖ్యమైన అలవాటుగా చేసుకోవాలన్నారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన పరిణామాల్లో ప్లాస్టిక్ కాలుష్యం ఒకటన్నారు. కార్యక్రమం నిర్వహణ పట్ల కళాశాల చైర్మన్ మీరావలి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వరద బాధితులకు వరుణ్ గ్రూప్ రూ.కోటి సాయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఇటీవల వదరల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వారికి బాధితులకు అండగా ఉండేందుకుగాను వరుణ్ మోటార్స్ ప్రయివేట్ లిమిటెడ్, వరుణ్ గ్రూప్ సంస్థ కోటి రూపాయలను అందచేసింది. శనివారం నగరంలోని హొటల్ నోవాటెల్ నందు జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, శాసన సభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా కోటి రూపాయల చెక్‌ను వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ దేవ్, వరుణ్ మోటార్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి. సత్యనారాయణతో పాటు పలువరు వరుణ్ గ్రూప్ సంస్థ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్ ద్వారా దీర్ఘకాలిక కేసుల పరిష్కారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : లోక్‌అదాలత్ ద్వారా దీర్ఘకాలిక కేసులు పరిష్కారమవుతున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారధి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సతీష్‌కుమార్ అధ్యక్షుతన శనివారం జరిగిన నేర సమీక్షలో ఆయన మాట్లాడారు. ఎస్పి చొరవతో ఎక్కువగా కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. జిల్లా లీగల్ లిటరసీ కార్యదర్శి లీలావతి మాట్లాడుతూ పెండింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలన్నారు. ఎస్పి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2019కు ముందున్న పెండింగ్ కేసుల దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. జైలు నుంచి విడుదలైన జాబితా వివరాలు సంబంధిత అధికారులతో మాట్లాడి పాతనేరస్థులు, చెడునడత కలిగిన వారిపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇటీవల వరదలు, వినాయక ఉత్సవాల బందోబస్తు, పలు నేరాల నియంత్రణ, రాత్రి వేళ గస్తీ తదితర విధుల్లో సమర్ధవంతంగా పనిచేసిన వారికి ఎస్పి ప్రశంసాపత్రాలను అందించారు.

జిల్లా జట్లకు పలువురు క్రీడాకారులు ఎంపిక



ప్రజాశక్తి- మాచర్ల రూరల్

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎంపిడిఒ సరోజనిదేవి అన్నారు. మండలంలోని కంభంపాడు జెడ్‌పి పాఠశాలలో స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోనల్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని, పోటీల్లో క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు కూడా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.విజయ కుమారి, ఎపిడి కె.మల్లికార్జునరావు, టిడిపి నాయకులు పి.అంజయ్య, బి.కృష్ణ, పిఇటి కర్తయ్య పాల్గొన్నారు.



ప్రజాశక్తి - కారంపూడి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మాచర్లలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన నియోజకవర్గ స్థాయి చెస్ పోటీల్లో కారంపూడి మండలం మిరియాల జెడ్‌పి పాఠశాల 9వ తరగతి విద్యార్థిను కె.మనీష, బి.భావన అండర్-14 విభాగంలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం వై.వెంకటేశ్వర్లు తెలిపారు. వీరితోపాటు శిక్షణిచ్చిన పిఇటి అంజమ్మ అభినందన సభ శనివారం నిర్వహించగా విద్యాకమిటి చైర్మన్ టి.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజాశక్తి - క్రోసూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అమరావతిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో అండర్19 ఖోఖో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు క్రోసూరు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎం.సుధీర్, కె.సంతోష్, డి.గణేశ్, పి.సాల్మన్ రాజ్, నారాయణ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మేరి సూజన్, పిఇటి సిహెచ్.నరసింహారావు తెలిపారు. వచ్చేనెలలో చిత్తూరులో జరిగే అంతర్ జిల్లాల పోటీలో వీరు పాల్గొంటారని అన్నారు. ఈ నెల 27న అచ్చంపేట జెడ్‌పి పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-17 జిల్లా జట్టుకు మోడర్ స్కూల్ విద్యార్థి ఎస్.శివగోపి, జగదీష్ రామ్, అండర్-14 జట్టుకు కిరణ్, కె.సాత్విక్, దేవేంద్ర, యస్.డి. అనిల్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

అంటువ్యాధులపై సెయింట్ ఆన్స్‌లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఐక్యూఎసి సహకారంతో అంటువ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సి.సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఐవి కంట్రోల్ సొసైటీ వారు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారూన్‌రోజ్, బి.జాయిస్, బి.రంజిత తదితరులు పాల్గొన్నారు.

బిహెచ్ కాలేజీలో దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బ్రాడీపేటలోని బిహెచ్ డిగ్రీ కాలేజిలో నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. అచిస్ దంత వైద్యశాల తరపున డాక్టర్ ఎస్.కె.అనుషాబేగం, డాక్టర్ జశ్వంత్ విద్యార్థినులకు దంత పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. వాసన్ ఐకేర్ తరపున వైద్య నిపుణులు విద్యార్థినులకు కంటి పరీక్షలు చేసి పలు జాగ్రత్తలు సూచించారు. వైద్యులకు కళాశాల అధ్యక్షులు డాక్టర్ బి.వి.విజయభాస్కర్, కార్యదర్శి చేగుశ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కౌసల్యాదేవి, వైస్‌ప్రిన్సిపాల్ ఎ.రాధామాధవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.

గౌరవనీయ ప్రిన్సిపాల్ సివిల్‌జడ్జి కోర్టు సీనియర్ డివిజన్, నరసరావుపేట.
E.A. 44/2022 in E.P. 62/2019
in OS 1/2000

బిట్వీన్ :
శ్రీ రామినేని కోటమ్మ (మరణం) మరియు ఇతరులు
.... పిటీషనర్లు / డిహెచ్‌ఆర్స్
మరియు
వడ్లమూడి రామయ్య (మరణం) మరియు ఇతరులు
.... ప్రతివాదులు / జెడిఆర్స్
R2 : వడ్లమూడి వెంకట సుబ్బమ్మ, భర్త : రామయ్య, డోర్ నెం. 1-15-1, బరంపేట, నరసరావుపేట.
R3 : వడ్లమూడి నాగేశ్వరరావు, తండ్రి : రామయ్య, డోర్ నెం. 1-15-1, బరంపేట, నరసరావుపేట.

సదరు పై నెంబరు పిటీషనర్సు మీ పైన E.A. 44/2022 నెంబరు పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో సదరు కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఇప్పటికే మీకు చాలాసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. సదరు పిటీషన్‌లో ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 21-10-2024వ తేదీన 10-30 గం.లకు మీరు హాజరు కాబడి మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది :21-10-2024

యస్.జి.యస్.పి. నాగేశ్వరరావు,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ నెం : 9441081262

గౌరవనీయ ప్రిన్సిపాల్ సివిల్‌జడ్జి కోర్టు సీనియర్ డివిజన్, నరసరావుపేట.
E.A. 78/2022 in E.P. /2022
in OS 309/2009

బిట్వీన్ :
సయ్యద్ నౌషద్ మరియు ఇతరులు
.... పిటీషనర్లు / డిహెచ్‌ఆర్స్
మరియు
షేక్ బాబావలి (మరణం) మరియు ఇతరులు
.... ప్రతివాదులు / జెడిఆర్స్
To,
JDR No.2 : షేక్ కుల్సన్ బీ భర్త : షేక్ బాబావలి, నివాసం : డోర్ నెం.15-7-14/1, పనసతోట, నరసరావుపేట పట్టణం.
JDR No.4 : షేక్ తోతి భర్త : కరీం, నివాసం : కృష్ణమహల్ వెనుక, రెడ్లబజారు, చిలకలూరిపేట పట్టణం.
JDR No.9 : షేక్ మక్తుమ్ భర్త : కాలేషావలి, నివాసం: సెయింట్ జాన్స్‌పాఠశాల (తెలుగు మీడియం) కారెంపూడి రోడ్డు, గురజాల పట్టణం.

పై నెంబరు అమలు దరఖాస్తులో పిటీషనర్స్ నీ పైన E.A. 78/2022 నెంబరు పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఈ పై నెంబరు పిటీషన్ మీకు తెలిసి కూడా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. సదరు పై నెంబరు పిటీషన్‌లో ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 14-10-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు హాజరు కాబడి మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 14-10-2024

యస్.జి.యస్.పి. నాగేశ్వరరావు,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ నెం : 9441081262

ముంపు నివారణకు శాశ్వత చర్యలు

గుంటూరు ఛానల్ విస్తరణ, ఆధునికీకరణపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి

భూసేకరణపై రైతుల అభిప్రాయాలు తీసుకోండి

ఇరిగేషన్ అధికారుల సమీక్షలో పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

'డ్రెయిన్ల నిర్వహణ సరిగా లేకపోవడంతో వరదలు ముంచెత్తి రైతులకు తరచూ ఇబ్బందులు వస్తున్నాయని ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రత్తిపాడు,పర్చూరు నియోజకవర్గాల్లో గుంటూరుఛానల్ ఆధునీకీకరణ పనులు, నల్లమడ డ్రైన్ తదితర అంశాలపై ఆయన శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో చర్చించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్థానిక ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్, గళ్లా మాధవితో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్షను నిర్వహించారు. గత సమావేశంలో గుంటూరు ఛానల్, గుంటూరు నల్లా, నల్లమడ వాగుల అభివద్ధి, విస్తరణ, ఆధునికీకరణపై చర్చించారు. గుంటూరు ఛానల్ విస్తరణ కోసం అవసరమైన భూసేకరణపై గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని పెమ్మసాని గారు అధికారులకు సూచించారు. భూమి ధరలు పెరిగాయని, దీనికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు నల్లా ఆధునికీకరణ, విస్తరణకు రూ.85 కోట్లు అవసరమని గుర్తించినట్లు చెప్పారు. కెనాల్ మురుగును నియంత్రిస్తే కాలుష్యాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. మంగళగిరిలో ఎస్‌టిపి నిర్మాణాలకు స్థలం లేని క్రమంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇదే విధంగా నల్లమడ వాగు ఆధునికీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వివరించారు. కలెక్టర్ ఎస్,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ



కాలేజి వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు

3వ తేదీ నుండి టెట్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు జిల్లాలో అక్టోబర్ 3 నుండి 21వ తేదీ వరకూ జరిగే ఎపి టెట్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని డిఆర్ఒ పెద్ది రోజా అన్నారు. పరీక్షలకు సంబంధించిన వివిధ శాఖల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో డిఆర్ఒ శనివారం ఆమె ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారుల్ని కోరారు. నిరంతర విద్యుత్ అందించాలని, సకాలంలో బస్సులు నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని కోరారు. సమావేశంలో డిఇఒ పి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి విద్యార్థులకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి-తాడేపల్లి :



స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో అన్ని విభాగాలలో ఉండవల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విజేతలైన బాపట్ల సోమ సహస్ర, కొల్లాటి కంచర్ల మెర్సి, శిగిరిశెట్టి హిత్విక్ సూర్యలను, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు షేక్ షాహిద్ అలీలను డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గరిక శాంతకుమారి, మండల విద్యాశాఖాధికారి డి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు తోకల ఆంజనేయులు అభినందించారు. గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 30వ తేదీన గుంటూరు డిసిసిబి హాల్లో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. దాల ద్రాక్షావలి, సర్వేశ్వరరావు, హెచ్ఎం ఎ.రాజకుమారి, కె.రాంబాబు పాల్గొన్నారు.

హిందూ కాలేజీలో అధిక ఫీజులు అరికట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరులోని హిందూ కాలేజీలో అధిక ఫీజులు వసూళ్లు అరికట్టాలని ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ యశ్వంత్, ఎస్.కె.సమీర్ కోరారు. శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సంవత్సరానికి రూ.18వేలు నిర్ణయించిందని, కానీ కాలేజీ యాజమాన్యం మాత్రం ప్రతి సంవత్సరం విద్యార్థి దగ్గర నుండి రూ.25వేలు చెల్లించాలని ఒత్తిడి చేస్తుందన్నారు. ఐదో సెమిస్టర్, మూడో సెమిస్టర్ పరీక్ష ఫీజు కట్టే సమయంలో మొత్తం కాలేజీ ఫీజు ని చెల్లిస్తేనే కాలేజి ఫీజు కట్టే అవకాశం కల్పిస్తామని ఇబ్బంది పెడుతుందన్నారు. యాజమాన్యం చర్యలతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కావున యాజమాన్యం నిర్దేశించిన ఫీజునే వసూలు చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుచరిత విద్యార్థులు పాల్గొన్నారు.

టిజెపిఎస్ కాలేజీలో జాషువా జయంతి

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక టిజెపిఎస్ కాలేజిలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ మహిళా కళాశాల విశ్రాంతా అధ్యాపకులు డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కవికోకిల బిరుదాంకితులు, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. ఆయనలో కష్టాలు ఎదుర్కొనే తత్త్వం నేటి యువతకు స్ఫూర్తి అని అన్నారు. కులం, మతం, అంటరానితనం తొలగినప్పుడే జాషువా చేసిన రచనలకు సార్థకత చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ భాను మురళి, డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, ఆర్.జయశైలజ, డాక్టర్ పి.దేవేంద్రగుప్త, మేజర్ పి.కుమార్‌రాజ తదితరులు పాల్గొన్నారు.

In the court of the 1st Addl. Junior Civil Judge, Tenali
O.S. 728/2022

Between :
Rathikrindi Prasada Rao ... Plaintiff
Vs
Venkata Krishna Choppara.... Defendant
To,
Venkata Krishna Chopparapu, S/o Venkateswarlu, Railway Employee (Points Man-A), Railway Station, Bandaru palli (V), Guntur Rural (M), Guntur Dist.

పై నెంబరు దావాలో పలుమార్లు కోర్టువారు మీకు కోర్టుద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా సమన్లు జారీ చేసినప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. ది. 14-10-2024న పై నెంబరు దావా వాయిదా వున్నది. కావున ది. 14-10-2024ర ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ప్రత్యుత్తరం ఇవ్వని ఎడల సదరు దావాను మీ పరోక్షంలో విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది : 14-10-2024

ఎస్‌కె.కాలేషా,
అడ్వకేట్, తెనాలి.
సెల్ నెం. 9949448699

పన్ను చెల్లింపునకు రెండ్రోజులే గడువు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రస్తుత అర్ధ సంవత్సరానికి ఆస్తి పన్ను చెల్లించడానికి మరో రెండ్రోజులే గడువు అని, కావున నగరంలో పన్ను చెల్లింపు దారులు సకాలంలో పనులు చెల్లించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసం క్యాష్ కౌంటర్లు ఆదివారం కూడా ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పని చేస్తాయని తెలిపారు. కావున జిఎంసికి చెల్లించాల్సిన ఆస్తిపన్ను, నీటిపన్ను, ఖాళీస్థలం పన్ను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

స్టాక్ మార్కెట్ పేరిట మోసపోయిన యువతి

ప్రజాశక్తి తెనాలి : స్టాక్ మార్కెట్ పేరిట వచ్చిన వాట్సాప్ మెసేజ్ ద్వారా ఓ యువతి మోసపోయి పోలీసులు ఆశ్రయించింది. పట్టణ టు టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాలు ప్రకారం నందుల పేటకు చెందిన నాగలక్ష్మి కి ఇటీవల వాట్సప్ ద్వారా స్టాక్ మార్కెట్ మెసేజ్ వచ్చింది. దానిని క్లిక్ చేయడం ద్వారా అవతలి వ్యక్తుల ప్రమేయంతో రూ.45.50 లక్షలు విడతలవారీగా ఆన్లైన్ చెల్లింపులు చేసింది. తాజాగా స్టాక్ మార్కెట్లో రూ.1.50 కోట్లు లాభం వచ్చినట్లు సదరు వ్యక్తులు ఆమెకు సమాచారం ఇచ్చారు. దాంతోపాటు లాభంలో 10 శాతం తమకు చెల్లించాల్సిందిగా డిమాండ్ చేశారు. అనుమానం వచ్చిన నాగలక్ష్మి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. వారు పట్టణ టూ టౌన్ పోలీసులకు రిఫర్ చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తాగి డ్రైవర్‌పై దాడి

ప్రజాశక్తి దుగ్గిరాల

మండలంలోని చింతలపూడి గ్రామం వద్ద శనివారం సాయంత్రం మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన జరిగినది. దుగ్గిరాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రేపల్లె డిపోకు చెందిన బస్సు రేపల్లె నుండి విజయవాడ వెళుతూ తెనాలి రూరల్ మండల గ్రామం నంది వెలుగు స్టాప్ లో ఆగినది. బాగా మద్యం తాగిన వ్యక్తి బస్సులోకి ఎక్కడంతో ప్రయాణీకులు అతన్ని దించి వేయాలని డ్రైవర్‌ను కోరారు. ఈ క్రమంలో కండక్టర్ డ్రైవర్ సమ్మెట గోపిని పిలిచి దించేందుకు సహాయం చేయవలసిందిగా కోరాడు. ఇంతలో వెనుక నుండి వచ్చి ఆటో ఆగినది. ఆటోలో మద్యం సేవించి ఉన్న మరో ముగ్గురు యువకులు బస్సు ఇంతసేపు ఎందుకు ఆపావు అని డ్రైవర్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఇంతలో పోలీసులు రంగ ప్రవేశం చేసి దాడి చేసిన ముగ్గురు యువకులను అదుపులో తీసుకున్నారు. వీరు తెనాలి సమీపంలోని మల్లెపాడు గ్రామానికి చెందిన కనపాల కిషోర్ కుమార్ కొలకలూరి నవీన్ కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన బేతపూడి రాజకిషోర్‌లుగా గుర్తించారు. బస్సులో మద్యం సేవించి ఉన్న వ్యక్తికి ఈ ముగ్గురికి ఎటువంటి సంబంధం లేదు. కేవలం బస్సు ఆపినందుకే మద్య మత్తులో దాడి చేసినట్లు పోలీసు విచారణలో తెలిసినది. బస్సును దుగ్గిరాల పోలీస్ స్టేషన్కు తరలించి ప్రయాణికులను వేరే బస్సులో పంపించి వేశారు. డ్రైవర్‌ను వైద్యం నిమిత్తం తెనాలి ఆసుపత్రికి తరలించారు. దుగ్గిరాల ఎస్సై ఎస్ వెంకట రవి ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో శుక్రవారం అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారిపై వాటిల్లిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తురిమెళ్ళ గ్రామానికి చెందిన మహిళ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తురుమెళ్ళ గ్రామానికి చెందిన గంగవరపు సుమతి (60), ఆమె భర్త లింగారావుతో ద్విచక్ర వాహనంపై సంతగుడిపాడు గ్రామంలో గల సొసైటీ బ్యాంక్ దగ్గరకు వెళ్లి పనులు ముగించుకొని తురిమెల్ల వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంపై నుండి కింద పడిన సుమతికి తీవ్రగాయాలు కాగా ఆమె భర్త లింగారావుకు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలు అయిన ఆమెకు స్థానికులు చికిత్స నిమిత్తం 108 ద్వారా నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ అశోక్ తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మండలంలోని నార్నెపాడు గ్రామంలో ఓ కంపెనీకి చెందిన సెల్ ఫోన్ టవర్‌కి సంబంధించి కాపర్ వైర్ కేబుల్ ను దొంగిలించిన కేసులో ఇద్దరినీ అరెస్టు చేసినట్లు ఎస్ఐ వి.సోమేశ్వరరావు శనివారం తెలిపారు. పెదకూరపాడు గ్రామానికి చెందిన షేక్ సుభాని, రామినేని నాగేశ్వరరావులను నార్నెపాడు కెనాల్ ఆటో పాయింట్ వద్ద ఉండగా అరెస్టు చేయడం జరిగిందని, వారి వద్ద నుండి రూ.48 వేల 600 ల విలువ గల కాపర్ వైర్ కేబుల్ ను , ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలను రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ వి.సోమేశ్వరరావు తెలిపారు.

ప్రయాణికుడి పర్స్ అందజేత

ప్రజాశక్తి - తెనాలి

రైలు ప్రయాణికుడు పోగొట్టుకున్న పర్సను జి ఆర్ పి పోలీసులు తిరిగి అతనికి అప్పగించారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణంలోని రామలింగేశ్వర పేట కు చెందిన ఎవి సుబ్రహ్మణ్యం ఈనెల 25న నారాయణాద్రి ఎక్స్ప్రెస్ లో తిరుపతికి బయలుదేరాడు. ప్లాట్‌ఫారం మీద అతని పర్స్ పడిపోయింది. గమనించిన ప్లాట్ ఫామ్ హౌస్ కీపింగ్ అసిస్టెంట్ లలిత ఆ పర్సన్ జి ఆర్ పి సిబ్బందికి అందజేసింది. దానిలో రూ.20,080 నగదు, క్రెడిట్ కార్డులు వగైరా ఉండటంతో వాటి ఆధారంగా సుబ్రహ్మణ్యాన్ని గుర్తించి, అతనికి అందజేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా లలితను జిఆర్పి సిబ్బంది అభినందించారు.

30లోగా ఇకెవైసి చేయిస్తేనే పంటల బీమా

ప్రజాశక్తి - మాచర్ల

రైతులు సోమవారం లోపు ఇకెవైసి చేయించుకుంటేనే పంటల బీమా వర్తిస్తుందని ఎడిఎ జగదీశ్వరరెడ్డి చెప్పారు. మాచర్ల వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలోని మాచర్ల, వెల్దుర్థి, దుర్గి, రెంటచింతల, గురజాల మండలాల రైతులు ప్రస్తుత ఏడాది ఖరీఫ్ సీజన్‌కు ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న రైతులు ఇకెవైసి చేయించుకోవాలని సూచించారు.



అర్జీలు స్వీకరిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక గ్రీవెన్స్‌కు 21 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రతినెలా 4వ శనివారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్‌లో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో అర్జిదార్ల నుండి 21 ఫిర్యాదులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు స్వీకరించారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ వినాయకం పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిలో హెచ్చరికల బోర్డు వద్ద రెవెన్యూ అధికారులు

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

ప్రజాశక్తి-ఈపూరు

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలుంటాయని తహశీల్దార్ ఎ.నళిని హెచ్చరించారు. మండలంలోని ఇనిమెళ్ల పరిధిలో 504/15 సర్వే నంబరులో రెవెన్యూ రికార్డు ప్రకారం ప్రభుత్వ భూమి 381.97 ఎకరాలు ఉండగా గతంలో సుమారు 250 ఎకరాలను పేదలకు డీకే పట్టాలుగా ఇచ్చారు. ఎన్ఎస్‌పి కాల్వ, జెడ్‌ఫి రోడ్డు పోను 98.25 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దీన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారనే సమాచారంతో తహశీల్దార్ శనివారం పరిశీలించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. సోమవారం నుండి రెవెన్యూ అధికారుల బృందం ప్రభుత్వ భూములను పరిశీలించి భూములున్నచోట హెచ్చరిక బోర్డులు ఏర్పాట్లు చేస్తారని తహశీల్దార్ ఈ సందర్భంగా చెప్పారు.

జాబ్‌మేళాలో 47 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - క్రోసూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. 6 కంపెనీలు చేపట్టిన ఇంటర్వ్యూలకు 183 మంది హాజరయ్యారు. 47 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజిరావు తెలిపారు.



సమాజాన్ని కవిత్వంతో మేల్కొల్పిన జాషువా



ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని జాషువా కళా ప్రాంగణంలో వినుకొండ జాషువా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో జాషువా 129వ జయంతి నిర్వహించగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాక్య అధ్యక్షులు సిహెచ్ జాన్‌సుందర్రావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గుర్రం జాషువా చిన్నతనం నుంచి సమసమాజ నిర్మాణం కోసం తన కవిత్వం ద్వారా ఎనలేని కృషి చేశారని చెప్పారు. వివక్షతను, అసమానతను తన కవిత్వం ద్వారా విమర్శించారని, ప్రజల్ని మేల్కొల్పిన వినుకొండ ఆణిముత్యం విశ్వనరుడయ్యాడని వివరించారు. '2024 రాష్ట్రస్థాయి జాషువా విశిష్ట సాహితి, కళా రంగ పురస్కారాన్ని వినుకొండకు చెందిన ప్రముఖ రంగస్థలం కళాకారుడు షేక్ సత్తార్, కందుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత నంది అవార్డు గ్రహీత సూరపోగు, ఏసుదాసుకు ప్రదానం చేశారు. ఆర్.జగ్గారావు, బి.రవికుమార్, ఆర్.ప్రసన్నకుమార్, పి.విజయ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద జాషువా విగ్రహానికి పలు సంఘాల నాయకులు పూలమాలలేశారు. పల్నాడు జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎం.వెంకటకోటయ్య, బి.శ్రీను నాయక్, ఎస్.నాగరాజు పాల్గొన్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో జాషువా చిత్రపటానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలేశారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు మాట్లాడారు. శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయం, జనవిజ్ఞాన వేదిక సంయుక్తంగా జయంతి సభ నిర్వహించగా టి.సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత డిఇఒ కె.జాషువా, సాహితీ విమర్శకులు డాక్టర్ పివి సుబ్బారావు మాట్లాడారు. చుక్క విన్సెంట్‌పాల్, భానుప్రసాద్, ఎన్.కోటి, కె.వెంకటేశ్వర్లు, అంజిరాజు పాల్గొన్నారు.

విశ్వనరునికి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు



ప్రజాశక్తి-ఈపూరు

జాషువా చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు. మాజీ జెడ్‌పిటిసి బి.కన్నయ్య మాట్లాడారు. సర్పంచ్ పి.చెంచయ్య, డి.మెహర్ స్వరాజ్, ఎస్.ముసలయ్య మాదిగ, వి.పేరయ్య మాదిగ, వి.రామయ్య మాదిగ, జోసెఫ్ మాదిగ పాల్గొన్నారు.



ప్రజాశక్తి- మాచర్ల

దళిత బహుజన బీమ్ సేన, డప్పు, జానపద కళాకారుల ఆధ్వర్యంలో జాషువా జయంతి నిర్వహించారు. జాషువా విగ్రహానికి దళిత బహుజన భీమ్‌సేన రాష్ట్ర అధ్యక్షులు పి.జార్జి పూలమాలలేసి మాట్లాడారు. డప్పు, జానపద కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎ.ఆదాము, శ్రీ వీరబ్రహ్మేంద్ర ప్రజా హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జి.అప్పారావు, చాకలి ఐలమ్మ సేవా సమితి సభ్యులు వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.పాండురంగారావు, బిసి సంఘం నాయకులు కె.జ్యోతి, దళిత బహుజన మహిళ నాయకులు కె.శారమ్మ, వి.పిచ్చయ్య, కె.యోహాను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

అసమానతలు, రుగ్మతలు పోవాలని, సమానత్వం



సాధించాలని కోరుకున్న వ్యక్తి విశ్వనరుడు గుర్రం జాషువా అని ప్రజాకవి డి.శేషారావు అన్నారు. స్థానిక కచేరి సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాషువా జయంతి నిర్వహించారు. యార్డు మాజీ చైర్మన్ బి.రాంగోపాల్రావు మాట్లాడుతూ కవిత్వం ద్వారా సమాజంలో మార్పునకు జాషువా కృషి చేశారన్నారు. మాజీ ఎంపీపీ జి.బాబురావు, డిస్ట్రిబ్యూషన్ కమిటీ మాజీ చైర్మన్ వి.అప్పారావు, కె.అప్పారావు, లగడపాడు సర్పంచ్ వి.నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు. జెడ్‌పి పాఠశాలలో గుర్రం జాషువా, భగత్‌సింగ్ జయంతి ఉత్సవాలు హెచ్‌ఎం రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలో వేసి నివాళులు అర్పించారు. జాషువా పద్యాలను తెలుగు ఉపాధ్యాయులు రాంబాబు రాగాయుక్తంగా ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.



ప్రజాశక్తి - అమరావతి

స్థానిక ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి కార్యాలయంలో జాషువా జయంతి సభ నిర్వహించారు. పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు మాట్లాడారు. జాషువా చిన్నతనం నుండే అంటరానితనం ఎదుర్కొన్నారని, అవహేళనలు, దుర్భర దారిద్ర్యం మధ్య తన జీవితాన్ని కత్తి మీద సాముల గడిపారని చెప్పారు. తన రచనలతో సమాజంలోని రుగ్మతలను ఎండగట్టారని చెప్పారు. జె.సత్యమూ, జి.రాజు, పానయ్య, శరత్, ఎస్.కె.సతార్, మస్తాన్, రామయ్య, పేతురు, ఆంజనేయులు, మంత్రాలు, శ్రీను పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు, యువకులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, యువతకు ఆదర్శ మూర్తి అయిన సర్దార్ భగత్‌సింగ్ జయంతి సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సీతారాం ఏచూరి ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పల్నాడు డిస్టెన్స్ అకాడమీ సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని పిడుగురాళ్ల పట్టణ సిఐ ఎస్.వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఒక నిప్పు కణికని, ఆయన్ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. 23 ఏళ్ల వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్‌సింగ్ 'నా దేహం కన్నా దేశం గొప్పది' అని నినదించారని గుర్తు చేశారు. అతిచిన్న వయస్సులోనే బ్రిటీష్ వారిని గడగడలాడించిన యోధుడు భగత్‌సింగ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కోటా సాయికుమార్ మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు కోసం సాగే పోరాటంలో విద్యార్థులంతా కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో పిఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బడేసా మస్తాన్‌రావు, పల్నాడు డిస్టెన్స్ అకాడమీ డైరెక్టర్ శైలజ, ఎస్ఎఫ్ఐ పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు రోహిత్, రామకృష్ణ, యాసీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భగత్ సింగ్ జయంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని వేలూరులోని ఎంవి రెడ్డి కంటి ఆస్పత్రిలో నరసరావుపేట సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి సర్పంచ్ బొంతా తిరుపతయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఎఐవైఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడారు. కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

నాటు వైద్యంతో మరణాలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

కుక్క, పాము కాటు వల్ల ఏటా పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువమంది నాటు వైద్యాన్ని ఆశ్రయించడంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.విద్య అన్నారు. స్థానిక సిహెచ్‌సిలో వైద్యులు రమేష్, చైతన్యతో కలసి శనివారం అవగాహన కల్పించారు. కుక్క కరిచినా, శరీరంపై గాయాలున్న చోట నాకినా, చొంగ ద్వారా వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు. ఇలా జరిగే యాంటీ రేబిస్ వేయించుకోవాలన్నారు. ఒకసారి రేబిస్ సోకితే బతకడం కష్టమన్నారు. పంచాయతీ సహకారంతో కుక్కలను నియంత్రించాలన్నారు. పాము కరిస్తే ఆ భాగాన్ని కదలనివ్వకుండా తక్షణం ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు.



తాడేపల్లిలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు





వడ్డేశ్వరం జడ్‌పి హైస్కూల్‌లో నిర్వహించిన జాషువా జయంతి సభలో మాట్లాడుతున్న డి.రమాదేవి, విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మనువాదాన్ని దునుమాడిన జాషువా

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా, యువ కిషోరం భగత్ సింగ్ జయంతి సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి





గుంటూరు సిపిఎం కార్యాలయంలో, ప్రభుత్వ మహిళా కళాశాలలో జాషువా, భగత్ సింగ్ చిత్రపటాల వద్ద ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకుల నివాళి



సుందరయ్యనగర్‌లో



ప్రగతినగర్‌లో

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తన కవితా జ్ఞానంతో , నాటి సమాజంలో జరుగుతున్న మూఢ నమ్మకాలకు, దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన అపర మేధావి గుర్రం జాషువా అని, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి అన్నారు. శనివారం ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129వ జయంతి వేడుక అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో డి రమాదేవి జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాలలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ జాషువా కుల అహంకారానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా, మూఢ నమ్మకాలను వ్యతిరేకిస్తూ అనేక రచనలు చేశారని, తాను చిన్నతనం నుండి అనేక అవమానాలకు ఛీత్కారాలకు గురి అయ్యారని అన్నారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే సమాజంలో ఆనాడు జరుగుతున్న దురాగతాలపై, వివక్షకు వ్యతిరేకంగా రచనలతో పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. కులాలు, మతాల అడ్డుగోడలను తొలగించుకొని, సమ సమాజ స్థాపన కోసం కృషిచేసిన జాషువా స్ఫూర్తితో అందరూ మెలగాలని ఆమె అన్నారు. సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని మేలుకొలపడానికి గుర్రం జాషువా చేసిన రచనలు, గుండెలను తాకే భావ కవితలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా పంజాబ్ రాష్ట్రంలో పుట్టిన భగత్ సింగ్ చిన్నతనం నుండే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తెల్ల దొరల పరిపాలన పోవాలని పోరాడే వారిని అన్నారు. తనను ఉరితీస్తారని తెలిసినా కూడా, దేశం కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధపడిన పోరాటయోధుడు భగత్ సింగ్ అని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న అనేక విషయాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పి బుజ్జి బాబు మాట్లాడుతూ జాషువా రచనల లో గబ్బిలం, ఫిరదౌసి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయని, ప్రజలను చైతన్యపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. అనంతరం గుర్రం జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో జాషువా పై వ్యాసరచన పోటీలలో పాల్గొనీ, గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఐద్వా నాయకురాలు రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు టి. శ్రీదేవి అమలాశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప, కే వెంకటేశ్వరరావు, శరత్ చంద్ర, శ్రీనివాసరావు, ఆనంద్ రావు, రామచంద్రారెడ్డి, శ్రీదేవి, విజయ్ కుమారి, తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :ప్రస్తుతం బిజెపి అమలు చేస్తానంటున్న మనువాదాన్ని వంద సంవత్సరాల క్రితమే నవయుగ కవి గుర్రం జాషువా దునుమాడారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు అన్నారు. జాషువా జయంతిని పురస్కరించుకుని తాడేపల్లి ముగ్గురోడ్డు సిపిఎం కార్యాల యం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ గబ్బిలం అనే గ్రంథ కావ్యం ద్వారా వర్ణ వివక్షను చీల్చి చెండాడిన మహానుభావుడని అన్నారు. సమాజం కోసం బతికే అసమానతల అంతానికి చివరి వరకు పంతం పట్టి పోరు కొనసాగించారని తెలిపారు. ముందుగా జాషువా చిత్రపటానికి సిపిఎం పట్టణ నాయకులు వేముల దుర్గారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, వి.శాస్త్రి, కె.మేరి, ఫిరోజ్‌ఖాన్, జాన్సన్, కె.పండు తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లిలో సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జాషువా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.రవి, ఈమని రామరావు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం.భాస్కరయ్య, సి హెచ్.సుందరరావు, ఆర్‌వి రాఘవయ్య, ఎస్.ఇమ్మానుయేలురాజు, వి.పార్థసారధి, మున్సిపల్ వర్కర్స్ నాయకులు కె.మేరి, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

జాషువా జయంతి సందర్భంగా తాడేపల్లి అంబేద్కర్ కాలనీలో (యానాదుల కాలనీ) ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తాడేపల్లి గుర్రం జాషువా సేవా సమితి ఆధ్వర్యంలో నోటుపుస్తకాలు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి మంగళగిరి : జాషువా జయంతి సందర్భంగా మంగళగిరి సిపిఎం పట్టణ కమిటీ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్టీ సభ్యులు జెవి రాఘవులు మాట్లాడుతూ జాషువా అనేక రచనలు సమాజానికి ఉపయోగపడ్డాయని అన్నారు. జాషువా కవితల స్ఫూర్తితో నేడు జరుగుతున్న అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్, ఎం బాలాజీ, ఎం చలపతిరావు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : మండల కేంద్రం దుగ్గిరాలలో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు జాషువా గురించి కొనియాడారు. కార్యక్రమంలో జెట్టి బాలరాజు, ఉన్నం బాబురావు బి.అమ్మిరెడ్డి శివనాగేశ్వరరావు, ఉన్న బుజ్జి వి.బసవయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి : భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం, సోషలిస్ట్ రాజ్యం ఏర్పాటు చేయాలనే దఢ సంకల్పంతో ఆయన చేసిన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని భారతదేశంలో సోషలిస్టు సమాజం ఏర్పడాలంటే భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్ అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా గాలిగోపురం సెంటర్లో గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-గుంటూరు :స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్, నవయుగ కవి చక్రవర్తి 129వ జయంతి సభలను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పలు ప్రదేశాల్లో నిర్వహించారు.

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో.. : స్థానిక బ్రాడీపేటలో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి ఎన్.భావన్నారాయణ పూలమాల వేశారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణకాంత్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నింపుకున్నాడని, యుక్త వయస్సులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. యువతకు, విద్యార్థులకు ఆయన ధైర్యం మార్గదర్శకం అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా, అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.సమీర్, యం.కిరణ్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు కె.నళినీకాంత్, బి.లక్ష్మణరావు, బైరగాని శ్రీనివాసరావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా కాలేజిలో...: స్థానిక ప్రభుత్వ మహిళా కాలేజిలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్, సమీర్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుచరిత, సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో..: స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో జాషువా 129వ జయంతి, భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. సుందరయ్య నగర్ అధ్యక్షులు షేక్.మస్తాన్ వలి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి ఆది నికల్సన్, కె.ఆంజనేయులు జాషువా, భగత్‌సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. కార్యక్రమంలో సిపియం శాఖ కార్యదర్శి గోనే లూథర్ పాల్, నాయకులు షేక్.ఖాసిం షహీద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో..: గుంటూ రు చిల్డ్రన్స్ క్లబ్ ప్రగతి నగర్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, జాషువా జయంతిని ప్రగతి నగర్‌లో నిర్వహించారు. చిల్డ్రన్స్ క్లబ్ నిర్వాహకులు కె.శ్రీనివాసరావు, టీచర్ బ్రహ్మానందం జాషువా, భగత్‌సింగ్ గురించి ప్రసంగించారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : పొనుగుపాడు జడ్‌పిహెచ్ స్కూలులో పూర్వవిద్యార్థి సంఘం, గ్రామ చిల్డ్రన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాషువా, భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. జాషువా చిత్రపటాలకు యుటిఎఫ్ నాయకులు కార్తీక్ శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు పూలమా లవేసి నివాళులర్పించారు. బాల బాలికలకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని :పెదకాకాని సిఐటియు కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి సందర్భంగా జాషువా చిత్రపటానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, బురదగుంట సాంబయ్య ఏ నాగేశ్వరావు షేక్ రవి జూన్ ఎస్ వీరమ్మ షేక్ మేరబి ఎం వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్ :పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జాషువా, భగత్ సింగ్ చిత్ర పటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు డి రమేష్‌బాబు, అభిలాష్. ప్రసంగించారు.

ప్రజాశక్తి - తెనాలి, ఎఎన్‌యు : తెనాలిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో నాయకులు సుభాష్, ప్రసంగించారు. ఆచార్య నాగార్జునా యూనివర్సిటీలో సర్దార్ భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యం లో వర్శిటీ లోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నవిత మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న నాటి నుంచే విప్లవ స్ఫూర్తి ని పొందారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రూపాస్, ఉపేంద్ర, పాల్గొన్నారు.



వర్సిటీలో




తెనాలిలో



పొనుగుపాడులో



పెదనందిపాడులో



పెదనందిపాడులో



పెదకాకానిలో



దుగ్గిరాలలో



మంగళగిరిలో

పింఛన్ల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వచ్చే నెల 1న జిల్లాలో పకడ్బందీగా పింఛన్లు పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీపై డిఆర్‌డిఎ పిడి, డిపిఓ, మండల ప్రత్యేక అధికారులు తదితరులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీన ఉదయం ఐదు గంటలకు జిల్లాలో పెన్షన్ల పంపిణీ మొదలు పెట్టాలన్నారు. పెన్షన్ మొత్తానికి సంబంధించి బ్యాంకుల్లో నగదును అందుబాటులో పెట్టుకోవాలని, సంబంధిత అధికారులు ముందుగానే పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసుకుని పెన్షన్ పంపిణీ చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి వేగం తగ్గించకుండా సకాలంలో పెన్షన్ల పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ చేపడుతుందని, గ్రామ, మండల స్థాయిలో అధికారులు పెన్షన్ల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీ త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు 30వ తేదీ రాత్రి మండలంలో రాత్రి బస చేసి క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని పింఛన్ల పంపిణిలో జాప్యం లేకుండా చూడాలన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ పి.అరుణ్‌బాబు

న్యాయవాది గుమస్తాల సమస్యలు పరిష్కారించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి



తమ సమస్యలను పరిష్కరించాలని న్యాయవాది గుమస్తాల సంఘం నాయకులు డిమాండు చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో సత్తెనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీకన్నా లక్ష్మీనారాయణకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది గుమస్తాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంగులూరి సుబ్బారావు మాట్లాడుతూ న్యాయవాది గుమాస్తాలకు మ్యాచింగ్ గ్రాంట్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. న్యాయవాదులకు మాదిరిగా న్యాయవాది గుమస్తాలకు కూడా కార్పస్ ఫండ్ రూ: మూడు కోట్లు మంజూరు చేయాలని డిమాండు చేశారు. రాష్ట్రంలోని న్యాయవాది గుమాస్తాలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముఖ్యులు, సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయవాది గుమస్తాల సంక్షేమ సంఘం రాష్ట్ర వెల్ఫేర్ కమిటీ మెంబర్ నాళం బాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురపు సురేష్, విజయవాడ గుమస్తాల సంఘ అధ్యక్షులు ఏంట్రాప్రగడ గోపాలకృష్ణమూర్తి, గుంటూరు న్యాయవాది గుమస్తాల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోతురాజు సాంబశివరావు గుంటూరు సభ్యులు, సత్తెనపల్లి సంఘం నుండి చిలూక అంబేద్కర్ అంగులూరి శామ్యూల్ పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణంలో పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్న క్రీడా ప్రాంగణాన్ని క్రీడాకారులకు అందుబాటులో తేవాలని, ప్రభుత్వం స్కిల్ అసెస్మెంట్ తొందరగా పూర్తి చేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని డివైఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శనివారం స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో నూతన కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. సత్తెనపల్లి పట్టణ కన్వీనర్‌గా వి.శ్రీనివాసరావును ఎన్నికయ్యారు. అక్టోబర్ 1న నరసరావుపేటలో విశాఖ ఉక్కు పరిరక్షణకు చేపట్టే ఒక్కరోజు దీక్షలలో విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జడ రాజ్ కుమార్, శివ నాగు, షరీఫ్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై ఎమ్మెల్యే తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను నరసరావుపేటఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం తనిఖీ చేశారు. పారిశుధ్య పనులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని మునిసిపల్ అధికారులను, ఉద్యోగులను హెచ్చరించారు. తడి,పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సహకరించాలన్నారు. మురుగునీటి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేసి దోమలు పెరుగుదలను అరికట్టాలన్నారు.

ఎంఇఓ కార్యాలయంలో డిఇఓ తనిఖీ

ప్రజాశక్తి - యడ్లపాడు

ఎడ్లపాడు ఎంఇఓ కార్యాలయాన్ని డిఇఓ కె.వెంకటేశ్వర్లు శనివారం తనిఖీ చేశారు. అనంతరం ఎడ్లపాడు ఓల్డ్ ఎంపీపీ యూపీ పాఠశాలను తనిఖీ చేశారు. స్కూల్లో ఎంఆర్‌సి రికార్డులను, స్టాఫ్ పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంఆర్‌సిలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. మొదటగా కవి సామ్రాట్ గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

గర్భిణులకు కలెక్టర్ సీమంతాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాతశిశు మరణాల నివారణకు పోషకాహారం దోహదపడుతుందని కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. శనివారం నరసరావుపేట పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో పోషణ్ మా కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలు, ఎంఎస్‌కెలు ఇతర లబ్ధిదారులకు పోషకాహారం ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు, పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా అక్షరాభ్యాసాలు, వెల్ బేబీ షో నిర్వహించారు.

గుంతలు పూడ్చించిన సర్పంచ్

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు గ్రామంలో సర్పంచి గుడిపూడి రాజు విస్తృతంగా కాల్వల పూడికతీత, పాగింగ్ వంటి కార్యక్రమాలను శనివారం చేపట్టారు. పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో ఇటీవల కురిసిన వర్షపు నీటి ప్రవాహ దాటికి గుంతలు ఏర్పడ్డాయి. పెదకూరపాడు బస్టాండ్‌లోకి ప్రవేశించే క్రమంలో రెండు భారీ గుంతలు ఏర్పడ్డాయి. పట్టించుకోవాల్సిన ఆర్అండ్‌బి అధికారులు మొహం చాటేయటంతో సమస్యను గుర్తించిన సర్పంచి రాజు సొంత నిధులతో టిప్పర్ డస్ట్ మిశ్రమం తెప్పించి కూలీలతో కలిసి గుంటలు పూడిపించారు.

పివి సురేష్ బాబుకు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి - వినుకొండ

మానవ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు పివి.సురేష్‌బాబుకు డాక్టరేట్ గౌరవం దక్కింది. వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ (డబ్ల్యూహెచ్‌ఆర్‌పిసి) వారి ఆధ్వర్యంలో ఢిల్లీలో అశోక్ హోటల్లో మాజీ కేంద్రమంత్రి షహనాజ్ హుస్సేన్ చేతుల మీదుగా అందుకున్నారు.

నెయ్యిలో కొవ్వు కలవటం అసాధ్యం : బొల్లా

ప్రజాశక్తి - వినుకొండ

తిరుపతి లడ్డు నెయ్యిలో కొవ్వు పదార్థాలు కల్తీ కలిశాయని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం ముమ్మాటికీ అవాస్తమని, ఆవు నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిపితే ఆ నెయ్యి విపరీతంగా దుర్గంధం వచ్చి పనికిరాదని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అన్నారు. తిరుపతి లడ్డు విషయంలో భక్తుల నమ్మకాన్ని పెంపొందించేందుకు శనివారం పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతమ్ రెడ్డి, ఎంఎన్ ప్రసాద్, అమ్మిరెడ్డి అంజిరెడ్డి పాల్గొన్నారు.

వరద బాధితులకు మోటార్ వెహికిల్ అసోసియేషన్ విరాళం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

విజయవాడ వరద బాధితులకు చిలకలూరిపేట మోటార్ వెహికల్ అసోషియేషన్ సభ్యులు వారి కార్యాలయంలోనే రూ.లక్ష విరాళాన్ని చెక్కు ద్వారా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ చెక్కును సిఎం సహాయనిధికి చేర్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ట్రేడ్ ఫెయిర్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ట్రేడ్ ఫెయిర్ నిర్వహించారు. కామర్స్ విభాగాధిపతి ఎస్.మోహన్ రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. లక్ష్మి కుమారిలు ట్రేడ్ ఫెయిర్ ను ప్రారంభించారు. ఈ ట్రేడ్ ఫెయిర్ కార్యక్రమంలో బీకాం విద్యార్థినీవిద్యార్థులు పలు రకాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఇతర కళాశాల విద్యార్థులూ పాల్గొన్నారు. స్టాల్స్ నిర్వహించిన వాణిజ్యశాస్త్ర విద్యార్థినీ విద్యార్థులు వ్యాపారంలోని భిన్న నైపుణ్యాలను, మెలకువలను నేర్చుకున్నారు. కార్యక్రమంలో కళాశాలలోని బోధనా, బోధనేతల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

'మీకు తెలుసా'పై అవగాహన

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని చిరుమామిళ్ల మోడల్ పాఠశాలలో 'మీకు తెలుసా'పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రి హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ విభాగం ఆధ్వర్యంలో వ్యక్తిగత శుభ్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు.



పర్యావరణ పరిరక్షణకు సీడ్‌బాల్స్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పర్యావరణ పరిరక్షణ కోసం స్థానిక జడ్‌పి బాలికల హైస్కూల్ ఆవరణలో వాసవీక్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి క్లబ్ సభ్యులు ఐదువేల సీడ్ బాల్స్ శనివారం తయారు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ మొక్కలు పెంపు వలన పర్యావరణ సమతుల్యత ఉంటుందని వివరించారు. రిటైర్డ్ డిప్యూటి డిఇఓ గాదె రామకృష్ణారావు మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో సీడ్ బాల్స్ చల్లటం ద్వారా వర్షాలు కురిసినప్పుడు అవి మొక్కలుగా మారి చెట్లుగా తయారు అవుతాయన్నారు. చెట్ల పెంపు ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చునని వివరించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి చెన్నకేశవరావు, పందిరి నరసింహారావు, బచ్చు రాజ్‌కుమార్, చుండూరు సత్యనారాయణ, తిరువీధుల వెంకటనాగేశ్వరరావు, గంగిశెట్టి రాధక్రిష్ణమూర్తి, హెచ్‌ఎం సకీనా పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ గుంటూరు వారి సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో 8వ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛతా హీ సేవ, స్వభావ స్వచ్ఛత.. సంస్కార స్వచ్ఛతలపై వ్యాచరచన, డ్రాయింగ్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గాడిపర్తి రామాంజనేయులు విజేతల వివరాలు వెల్లడించారు. వీరికి ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రశంసా పత్రాలతో పాటు ప్రోత్సాహక బహుమతులను కూడా అందించనున్నట్లు జన చైతన్ సమితి కార్యదర్శి సాంబశివరావు వివరించారు. కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, రవి పాల్గొన్నారు.

పెదకూరపాడు సబ్ రిజిస్ట్రార్‌గా హుస్సేన్

ప్రజాశక్తి -పెదకూరపాడు



పెదకూరపాడు రిజిస్టర్‌గా ఎండిఎన్.హుస్సేన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా పెదకూరపాడు కేటాయించారు. ఈయన గతంలో దర్శి, ఇందుకూరుపేట, నెల్లూరు జిల్లా ఆడిట్ విభాగంలో పని చేశారు. ప్రస్తుతం మార్కాపురం నుండి బదిలీపై వచ్చారు. రిజిస్ట్రేషన్ సిబ్బంది అతనికి స్వాగతం పలికారు.

సత్తెనపల్లి నూతన సబ్ రిజిస్ట్రార్‌గా అశోక్


ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్



నూతన సబ్ రిజిస్ట్రార్‌గా బి.అశోక్ భాద్యతలు శనివారం స్వీకరించారు. ఈయన పల్నాడు జిల్లా గురజాల సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించారు. బదిలీలో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్టేషన్ విషయంలో ఎటువంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా ఉండేలా చర్యలు చెప్పడతానని అన్నారు.

వేదనకు అక్షర రూపమిచ్చిన జాషువా





గుంటూరులో గల్లా మాధవి నివాళి



ప్రజాశక్తి - ఎఎన్‌యు

వేదనకు అక్షరరూపమిచ్చిన మహాకవి గుర్రం జాషువా అని ఆయన కవిత్వం యువతకు మార్గదర్శకమని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు అన్నారు. శనివారం ఆ యూనివర్శిటీలో బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో గుర్రం జాషువ జయంతి వేడుకను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలహారాలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథి డైకర్టర్ ఎం.త్రిమూర్తిరావు మాట్లాడుతూ అవరోధాలను అస్త్రాలుగా మార్చుకున్న ఘనత కవి జాషువాకే దక్కుతుందన్నారు. అనంతరం యూనివర్సిటీ గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య కె.సోమశేఖర్, అంబేద్కర్ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య వై అశోక్ కుమార్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.సురేష్ మాట్లాడారు. సమాజంలోని వివక్షలు, రుగ్మతులు రూపుమాపేందుకు జాషువా చేసిన సామాజిక రచనలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. అన్ని యూనివర్సిటీలలో జాషువ కళాపీఠాలు ఏర్పాటు చేసి ఆయన సాహిత్యంపై క్షేత్రస్థాయిలో అధ్యయనం జరిగేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు ఎన్.వెంకటేశ్వరరావు, టిఎన్‌టియుసి నాయకులు కోటేశ్వరరావు, పూలే అధ్యయన కేంద్రం ప్రోగ్రామర్ బి.కోటి, పరిశోధక సంఘ నాయకులు పి.అభిషేక్, వై .రవికిరణ్, టి.రాంబాబు, డాక్టర్ రాజశేఖర్, వై.రాజేష్, ఎన్.శాస్త్రి, సునీల్, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రఫుల్, కార్యదర్శి ఆనంద్, సలహాదారుడు నరేంద్ర, ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు .జిల్లా ప్రతినిధి

సమసమాజ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని నగరంపాలెంలోని గుర్రం జాషువా విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ సంస్కరణే లక్ష్యంగా జాషువా సష్టించిన సాహిత్యం ఎప్పటికీ తెలుగు ప్రజల హదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోదుంటే అతిశయోక్తి కాదు. తెలుగు సాహితీ లోకంలో ఆయన దిగ్గజ వ్యక్తిగా నిలిచిపోతారు.కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జాషువా పోరాడారన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

గుర్రం జాషువా జయంతిని జాషువా విజ్ఞాన సమితి కార్యదర్శి కనపర్తి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్ వద్దనున్న విగ్రహానికి నివాళులు అర్పించారు. స్థానిక ఎన్‌జిఓ కళ్యాణమండపంలో జాషువా సాహిత్యంపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు ఇ.రాజారామ్, బి.కృష్ణమాస్టర్. వి.రత్నం, ఎల్.ప్రసాద్‌రావు, కె.రమేష్, కొమ్ము లక్ష్మణరావు, పి.రాజగోపాల్, జి.ఆల్విన్, ఇ.ప్రేమ్ కుమార్, సి.శ్యామ్, ఎస్.మురళీధర్, వై.రవి కిరణ్ పాల్గొన్నారు

పోలీసులకు ఎస్‌పి ప్రశంసలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల్లో ఉత్తమ సేవలందించిన మంగళగిరి పట్టణ సిఐ వినోద్ కుమార్‌కు అభినందన పత్రాన్ని శనివారం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సైతం విధులు నిర్వహించి, ప్రజలను, వాహనదారులను అప్రమత్తం చేయటంలో ఎంతగానో కృషి చేసి, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉత్తమ సేవలను అందించినందుకు గాను మంగళగిరి పట్టణ సీఐ వినోద్ కుమార్‌కు గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ అభినందన పత్రాన్ని అందజేశారు.



ప్రజాశక్తి - తెనాలి

పట్టణ వన్‌టౌన్ సిఐ వీరంకి మల్లికార్జునరావు, కోర్టు కానిస్టేబుల్ కోటి ఇరువురూ జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ ప్రశంసలందుకున్నారు. వన్‌టౌన్ పరిధిలో ఉన్న ఎక్కువ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కారానికి కృసి చేసినందుకు ఇరువురిని అభినందించి ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే సీఐ దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన మరో కేసులో ముద్దాయికి 20 ఏళ్ళ జైలు శిక్ష పడిన విషయాన్నీ పరిగణలోకి తీసుకున్నారని సిఐ వెల్లడించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది సిఐ, కానిస్టేబుల్‌ను అభినందించారు.



ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరు సిఐ గంగా వెంకటేశ్వర్లుకు ఎస్పి సతీష్ కుమార్ నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల సమయంలో సిఐ తన సిబ్బందితో కృష్ణానదీ పరీవాహక, లంకప్రాంతాల్లో నివాసం ఉంటున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో చేసిన కృషిని మెచ్చుకుంటూ ఎస్‌పి ప్రశంసాపత్రాన్ని అందించారు. సిఐని పలువురు అభినందించారు.



అనారోగ్య బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి అని తాడేపల్లి టిడిపి మండలాధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి వడ్డేశ్వరం, చిర్రావూరు, ప్రాతూరు, పెనుమాక గ్రామాలకు చెందిన పలువురు దరఖాస్తు చేసుకోగా వారికి టిడిపి నాయకులు చెక్కులను శనివారం అందజేశారు. చిర్రావూరు గ్రామానికి చెందిన మేకల పాండురంగారావుకు రూ. 50 వేలు, వడ్డేశ్వరం గ్రామానికి చెందిన వడ్డేశ్వరం అమర్‌బాబుకు రూ.40 వేలు ప్రాతూరు గ్రామానికి చెందిన చొక్కా ఆనందరావుకు రూ.27,348 వేలు, పెనుమాక గ్రామానికి చెందిన బోనం హేమంత్‌రెడ్డికి రూ.30 వేలు, గుడివేక ఊర్మిళకు రూ.35,319 అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమరా సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో వడ్డేశ్వరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఇ.బాబు, చిర్రావూరు అధ్యక్షులు వి.శ్రీనివాసరావు, ప్రాతూరు అధ్యక్షులు ఎ.శ్రీనివాస్, పెనుమాక అధ్యక్షులు పి.వీరేంద్రనాథ్. ఎ.సుబ్రహ్మణ్యం, ఎస్.ఇమాంస, ఎస్.జానీ, ఎం.మౌలాలి, ఎస్.మస్తాన్ బి, ఎస్.అబ్దుల్ గఫూర్, వడ్డేశ్వరం పండు, సి.శ్రీనివాసరావు, పి.పాములు, వి.శివయ్య, ఎ.నరసింహారావు, ఎం.మహేశ్వరరావు, పి.రాజేష్, సి.మధుబాబు, పి.రాము, కె.కోటేశ్వరరావు, పి.బాబురావు, పి.జానీ ఖాన్, కె.పథ్వి, కె.నాగార్జున పాల్గొన్నారు.

వర్సిటీలో రెండ్రోజుల జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రొఫెసర్ కొత్త సచ్చిదానందమూర్తి రచనలను నేటి తరానికి పరిచయం చేసేందుకు సోమ, మంగళవారాల్లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు విసి గంగాధరరావు తెలిపారు. శనివారం ఈ జాతీయ సదస్సుపై సమావేశం నిర్వహించారు. విసి మాట్లాడుతూ పద్మ విభూషణ్ ప్రొఫెసర్ కొత్త సచ్చిదానందమూర్తి విజన్ ఆన్ ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్ రిఫ్లెక్షన్స్ ఆన్ 21వ సెంచరీ ఎడ్యుకేషనల్ పాలసీ అండ్ ప్లానింగ్ ఇన్ ఇండియా అనే అంశంపై సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ సదస్సుకు దేశంలోని ప్రముఖులు విచ్చేనున్నట్లు తెలిపారు.

ఇంటి నిర్మాణాలను పూర్తి చేయండి

ప్రజాశక్తి - చేబ్రోలు

అసంపూర్తిగా ఉన్న గృహనిర్మాణాలను మార్చి 2025నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్‌కె.జానీ బాషా తెలిపారు. శనివారం గృహనిర్మాణశాఖ సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించింది. మన ఇల్లు మన గౌరవం కొత్త పథకం ద్వారా పెండింగ్ నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, మార్చి 2025 నాటికి పూర్తిగా బిల్లులు చెల్లిస్తారని అన్నారు.

యూనివర్సల్ కాలేజీలో ప్రెషర్స్ డే

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని నరసరావుపేట రోడ్డు భోగిపళ్ళు యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్, డిప్లమో విభాగాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ కరస్ పందెం ఫాదర్ పి బాలస్వామి జేసీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.కోటిరెడ్డి, పాలిటెక్నిక్ విభాగపు ప్రిన్సిపల్ ఎం.జయరామిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో ప్రసన్న అన్నారు. మండలంలోని మందడం సెక్టార్ తాళ్లాయపాలెం-6 అంగన్వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాలను పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. ఫౌష్టికాహారాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే ఆహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను ప్రదర్శించారు. వారికి అందజేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ పి.శీతారావమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.



స్వర్ణాంధ్ర-2047 పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పోటీలలో నారాకోడూరు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. శనివారం నారాకోడూరు జెడ్‌పి పాఠశాలలో ఐదు హైస్కూల్ విద్యార్థులకు మండలస్థాయిలో వ్యాసరచనలు, డిబేట్లు, ఎలాక్యులేషన్(ఉపన్యాసాలు)అంశాలపై పోటీలు నిర్వహించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ ఎ-2047 అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమస్థానంలో నారాకోడూరు విద్యార్థినిలు ఎస్‌కె.నజ్మా, దాసరి ధరణి, ఎం.లహరి, ద్వితీయస్థానంలో కెసి హైస్కూల్ కొత్త రెడ్డిపాలెం విద్యార్థిని వి.మాధురి, జెడ్‌పిహెచ్‌ఎస్ వేజెండ్ల విద్యార్థిని ఎస్‌కె.ఆఫ్రిన్, ఎస్ఎన్‌జిహెచ్‌ఎస్ విద్యార్థులు ఎస్‌కె.హర్షియా, డి.రాజేష్ నిలిచారు. వీరందరూ ఈ నెల 30న జిల్లా స్థాయిలో జరిగే స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఏ 2047 పాల్గొననున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎవిహెచ్.ప్రసాద్ తెలిపారు. మండల స్థాయి విజేతలకు ఎంఇఓ, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎం .ఏడుకొండలు ఉపాధ్యాయులు పి.రాజ్యలక్ష్మి, బి.కోటి పద్మ సుబ్బారావు పాల్గొన్నారు.

వంద రోజుల్లోనే సంక్షేమం, అభివృద్ధి

ప్రజాశక్తి - మంగళగిరి

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం డిప్యూటి కమిషనర్ డి.శ్రీకాంత్ అధ్యక్షతన మంగళగిరి పట్టణ ఈద్గా హాల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి కమిషనర్ డి.శ్రీకాంత్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు, సామాజిక పింఛన్ పెంపు తదితర కార్యక్రమాలతో అన్ని వర్గాలకు ప్రభుత్వం చేదోడు వాదోడుగా నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోవాడ దుర్గారావు, వాక మాధవరావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, పట్టణ ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ర్యాలీ..

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల ఒకటవ తేదీ నుండి 30 వరకు జరిగే పోషకాహార కార్యక్రమంలో భాగంగా శనివారం మంగళగిరి పట్టణంలో అంగన్వాడీలు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. గండాలయ్యపేట అంగన్వాడీ కేంద్రంలో ర్యాలీ చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆకుకూరలు, మునగాకు, చిరుధాన్యాలు తీసుకోవాలని, బాలాంమృతం పిల్లలందరికీ పెట్టాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ వి.శ్రీదేవి, సెక్టార్‌లో గల అంగన్వాడి టీచర్ల పాల్గొన్నారు.

నటి నటాలీ స్మిత్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రముఖ బ్రిటిష్ నటి, ఆస్కార్ గ్రహీత డేమ్ మార్గరెట్ నటాలీ స్మిత్ (89) మృతి పట్ల మూవిఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లుగా మా-ఏపి వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ దర్శకులు దిలీప్ రాజా శనివారం తెలిపారు. హ్యారీ పోటర్ చిత్రంలో విశేష నటన కనబరిచిన ఆమెకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపురావడమే కాకుండా రెండుసార్లు ఆస్కార్ అవార్డులు, నాలుగు బ్రిటిష్ అవార్డులను సొంతం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆమె అభిమానులకు ప్రగాఢ సంతాపాన్ని మా-ఏపి వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు బాలకుటీర్ విద్యార్థి



ప్రజాశక్తి-గుంటూరు

ఆధునిక జీవనవిధానంలో ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న ఒత్తిడిని అధిగమించి, మానసిక ప్రశాంతత చేకూర్చడానికి యోగా ఎంతో తోడ్పడుతుందని బాలకుటీర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ యన్.మంగాదేవి శనివారం తెలిపారు. సీబీఎస్ఈ సౌత్‌జోన్ తమిళనాడు, చెంగల్పట్టులో నిర్వహించిన యోగా కాంపిటేషన్-2024లో వ్యక్తిగత ఆర్టిస్టిక్ అండర్-19 విభాగంలో చేతన, చౌడవరంలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి జి.వినయ్ సాయిరామ్ విజయం సాధించి, గుజరాత్‌లోని సూరత్‌లో జరిగే సిబిఎస్ఈ నేషనల్ పోటీలకు ఎంపికయ్యాడని, ఈ సందర్భంగా డాక్టర్ మంగాదేవి వినయ్ సాయిరామ్‌ను అభినందించారు. కార్యక్రమంలో చేతనా కార్యనిర్వాహకురాలు మరుద్వతి, ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఔషధ సూత్రీకరణపై హిందూ ఫార్మసీ లో వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

ఔషధ సూత్రీకరణ, విశ్లేషణ సాధనాలపై స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజీలో శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్టుమెంటు విద్యార్థులు పాల్గొన్నారు. ఫార్మాసుటికల్ ఎనాలిసిస్ విభాగాధిపతి డాక్టర్ పి.నాగరాజు, ఫార్మాసూటిక్స్ విభాగాధిపతి డాక్టర్ వి.వాసునాయక్ పర్యవేక్షణలో విద్యార్థులకు కళాశాలలో వివిధ సూత్రీకరణ, విశ్లేషణాత్మక సాధనాల పనితీరు గురించి అధ్యాపకులు శిక్షణ ఇచ్చారు. అనంతరం వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.నాగభూషణం, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



సాధనాల పనితీరును వివరిస్తున్న అధ్యాపకులు



నాగేశ్వరరావు దంపతుల్ని సత్కరిస్తున్న రాయపాటి శ్రీనివాస్, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

జెకెసిలో విద్యార్థిగా చేరి ప్రిన్సిపల్‌గా ఉద్యోగ విరమణ

డాక్టర్ ఇంటూరి నాగేశ్వరరావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఇంటూరి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కమిటీ అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ నాగేశ్వరరావు ఇదే కాలేజీలో చదివి, ఇదే కాలేజీ అధ్యాపకులుగా చేరి, ప్రిన్సిపల్‌గా గత పది సంవత్సరాలుగా కాలేజి అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కమిటీ సెక్రటరీ జాగర్లమూడి మురళీమోహన్ మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు, విద్యను, క్రమ శిక్షణను విద్యార్థులకి నేర్పించి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దిన ఒక ప్రధాన ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు అని అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ వేల మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటంలో నాగేశ్వరరావు ముఖ్యపాత్ర పోషించాడన్నారు. కార్యక్రమంలో కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘము సెక్రటరీ చుక్కపల్లి రమేష్, డాక్టర్ కె.కృష్ణప్రసాద్, వి.కుప్పుస్వామి, జి.మంగయ్య, ఎస్ఆర్‌కె.ప్రసాద్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పి.గోపిచంద్ తదితరులు నాగేశ్వరరావు సేవలన కొనియాడారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంప్ ఎన్నారై పీజీ విద్యార్థుల జట్టు



ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎన్నారై మెడికల్ కళాశాల ఆవరణలో అంతర్యుద్ధ్ స్పోర్ట్స్ ఫెస్ట్ విజయవంతంగా ముగిశాయి. శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులను డీన్ డాక్టర్ లక్ష్మీ, అడ్మినిస్ట్రేటివ్ మండవ విష్ణువర్ధన్, ప్రిన్సిపల్ డాక్టర్ శివ ప్రభోధ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ తదితరులు అందజేశారు. పీజీ విద్యార్థుల గ్రూప్ ఓవరాల్ ఛాంప్ సాధించగా, ట్రోఫీని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జనరల్ సర్జన్ పీజీ విద్యార్థి డాక్టర్ పవన్‌కు అంకితం చేశారు. విజేతలను కళాశాల సిబ్బంది, వైద్య విద్యార్థులు అభినందించారు.

సంకల్ప్ ఫెస్ట్‌లో మలినేని విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థినులు కళ్లం హరనాధరెడ్డి ఇంజినీరింగ్ కాలేజిలో జరిగిన సంకల్ప్-2024 టెక్నికల్ ఫెస్ట్‌లో పాల్గొని బహుమతులు సాధించారని మలినేని విద్యాసంస్థల అధినేత డాక్టర్ పెరుమాళ్లు తెలిపారు. డి.మంజీర టీమ్, పి.తేజస్విని పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్‌లో ప్రథమ, తృతీయ బహుమతులు సాధించా రన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను మలినేని పెరు మాళ్లు, ప్రిన్సిపాల్ జె.అప్పారావు, తదితరులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

రేపు కార్మిక, ఉద్యోగ ప్రదర్శన, ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

దేశవ్యాప్త పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ తదితర పర్మినెంట్ కాని ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 30న గుంటూరులో వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జరగనున్న నిరసన ప్రదర్శన, ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పిలుపునిచ్చారు. శనివారం బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు. 30న జరిగే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పీస్‌రేట్, ఎన్ఎంఆర్, వివిధ రకాల పేర్లతో పనిచేస్తున్న పర్మినెంట్ కాని ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లాలో స్పిన్నింగ్, టుబాకో, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు, వైద్య ఆరోగ్య రంగాల్లో, యూనివర్సిటీలలో, విద్యుత్, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆర్టీసీ, రైల్వే, యార్డు, ఆటోనగర్లు, షాపింగ్ మాల్స్ వివిధ రకాల సంస్థలలో పనిచేయుచున్న పర్మినెంట్ కానటువంటి కార్మికులు, ఉద్యోగులకు కనీస ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనం అమలు కావట్లేదన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ, వారాంతపు సెలవులు లేవన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు చెప్పినా ప్రభుత్వ రంగ సంస్థల్లో సైతం అమలకు నోచుకోలేదన్నారు.కావున హక్కుల సాధన కోసం వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ఒకేతాటిపైకి రావాలని కోరారు. దీనిలో భాగంగా జరుగుతున్న ప్రదర్శన, ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి ఎం.సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బి.ముత్యాలరావు, బి లక్ష్మణరావు, నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: దీర్ఘకాలంగా మున్సిపాలిటీలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉద్యమిద్దామని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బూరుగ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. 30న అఖిల భారత డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని కోరుతూ నులకపేట అన్న క్యాంటీన్ వద్ద మున్సిపల్ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వై.రాంబాబు, శివమ్మ, నాగమణి, కె.అనూష, ఎం.శాంతమ్మ, ఎం.నాగేశ్వరరావు, ఎం.బాబ్జీ, బాల తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు వై.నేతాజీ, లక్ష్మీనారాయణ తదితరులు



తుళ్లూరులో ప్రచారంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎం.రవి, కార్మికులు

ప్రజాశక్తి - తుళ్లూరు: కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈనెల 30న గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో కార్మికులు,ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు శనివారం తుళ్లూరులో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు కె గోపిరాజు,ఎల్ సుఖవేణి,వి బుజ్జి, వీర్లంకమ్మ, ఎం మేరీ,రజిని, గురవమ్మ సిఐటియు నాయకులు పేరం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక అంశాలపై అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి-గుంటూరు : ఇంజినీరింగ్ విద్యార్థులు వారి బ్రాంచిలకు సంబంధించిన సబ్జెక్టులపైనే కాకుండా ప్రాథమిక సైన్స్, మేథమేటిక్స్ విషయాలపై అవగాహన కలిగి ఉండాలని చైనాలోని షెంఝెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మెహరన్ మజాందరణి తెలిపారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నాన్ లీనియర్ అనాలిసిస్ అండ్ సైంటిఫిక్ కంప్యూటింగ్ అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శనివారం ముగిసింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ మజాందరణి మాట్లాడుతూ మార్కెట్‌లలో ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవడానికి, సమీకత ఆర్థిక మార్పులపై అధ్యయనం చేయడానికి మేథమేటిక్స్‌లోని డిఫరెన్షియల్ సమీకరణాలనే ఉపయోగించాలన్నారు. అంతేకాకుండా జనాభావృద్ధి, వ్యాధులవ్యాప్తి మొదలైన వాటిని అంచనా వేసేందుకు కూడా ఈ సమీకరణాలు ఉపయోగిస్తామనిన్నారు.



వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో వీసీ తదితరులు

యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ ప్రొఫెసర్ పూనమ్‌సింగ్, విద్యాసాగర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మధుమంగల్‌పాల్ మాట్లాడుతూ ఫజీగ్రాఫ్‌లను టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లలో ఉపయోగించవచ్చునన్నారు. సదస్సులో భోపాల్‌లోని ఐఐఎస్ఈఆర్ డాక్టర్ మానస్‌కర్, విజ్ఞాన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తదితరులు ప్రసంగించారు.

ఆర్‌విఆర్ లో ప్రొటోటైప్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో 'రూపజ్ఞా-2024' పేరుతో జాతీయ స్థాయి ప్రొటోటైప్ పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. శనివారం పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకష్ణ, సిబ్బందితో కలిసి పోస్టర్‌ను, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ నవంబర్ 2న ప్రాథమిక దశ, 16న ఫైనల్స్ ఉంటాయని, ఫైనల్స్‌లో ప్రతిభ చూపి, ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారన్నారు. అలాగే వారిని అంకుర పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించేందుకు వారి ప్రొటోటైప్‌లను ప్రోడక్ట్ దిశ వరకు చేరవేసేందుకు ప్రోత్సాహిస్తూ, తమ కళాశాల ఇంక్యూబేషన్ సెంటర్ నుండి రూ.10 లక్షలు ఇగ్నిషియం గ్రాంట్ ద్వారా నగదు అందిస్తూ, వారికి అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు https://tinyurl.com/prototypingc అనే ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

వ్యాయామంతో గుండె పదిలం

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మణిపాల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వాక్‌థాన్

ప్రజాశక్తి-తాడేపల్లి

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండె జబ్బులపై అవగాహన కల్పించేందుకు తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం వాక్‌థాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ గుండె వైద్యులు డాక్టర్ ఎన్.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలితో చాలా మంది చిన్న వయసులోనే గుండె జబ్బులతో తమ జీవితాన్ని కోల్పోతున్నారన్నారు. కరోనా మహమ్మారి తర్వాత ఈ ధోరణి మరింత పెరిగిందన్నారు. ప్రజల్లో గుండె జబ్బులపై అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఈ వ్యాధిని నివారించడానికి ప్రతి ఒక్కరినీ అప్రమత్తం చేయడం కోసం ప్రతి సంవత్సరం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్ర మాలను నిర్వహిస్తోందన్నారు. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆరోగ్య ప్యాకేజీలు రూ.3999, రూ.5999, రూ.9999 అక్టోబర్ పదో తేదీ వరకు మణిపాల్‌లో అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ ప్యాకేజీలు రక్తంలో కొలెస్ట్రాల్, గుండె సంబంధిత సమస్యలను గుర్తించడానికి రూపొంది ంచబడ్డాయని తెలపారు. తద్వారా గుండెపోటు, గుండె సంబంధిత వ్యాధులను తగ్గించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి వీలు పడుతుందన్నారు. వయసుతో నిమిత్తం లేకున్నా ప్రపంచాన్ని చుట్టుముడుతున్న గుండె సంబంధిత సమస్యలకు శారీరక శ్రమ లేకపోవడమే ప్రధాన కారణమని, అందుకే నడక, ఈత కొట్టడం, సైక్లింగ్ చేయడం తదితర శారీరక శ్రమల ద్వారా గుండెను దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా వుంచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి, మణిపాల్ కార్డియాలజిస్టులు డాక్టర్ నర్రా సందీప్, డాక్టర్ దిలీప్ రట్టి, డాక్టర్ లక్ష్మీ నవ్య, డాక్టర్ శ్రీనివాస్‌బాబు, డాక్టర్ సమరసింహారెడ్డి పాల్గొన్నారు.

